# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 292 | హైదరాబాద్ | మంగళవారం | 14- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

**రిపోర్టర్లు కావలెను**

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


# ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం

- మంచి పనులు చేసి శభాష్ అనిపించుకుంటాం
- సాగునీటి సమస్యలను తీర్చేలా కార్యాచరణ
- పది నియోజకవర్గాలకు నీరందించే బాధ్యత మాదే
- మంత్రులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,
- మంచుకొండ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన
- పాల్గొన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం,ప్రజాక్షేత్రం:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. పది వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే.. పాలేరుకు గోదావరి జలాలు వస్తాయన్నారు. ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలు సస్యశ్యామలం చేయాలన్నదే తన రాజకీయ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కావడంతోపాటు భద్రాచలంకి రైల్వే లైన్, కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ రావాలన్నారు. మీ కష్టాలు తెలుసు, మీ అవసరాలు సైతం తనకు తెలుసునన్నారు. అన్ని పనులు పూర్తి చేసి.. మీతో శబాష్ అనిపించుకుంటా నని.. అంతే తప్ప. ఛీ చీ అని మాత్రం అనిపించుకోనని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలోని రఘునాధపాలెం మండలం మంచుకొండ ఎత్తిపోతల పథకానికి మిగతా 2లో..



## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్లు
- టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు




## పండుగ వేళ అదిరిపోయే న్యూస్..

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలు..



## కిషన్‌రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ,స్పీకర్ ఓం బిర్లా
- నటుడు చిరంజీవి, పలువురు కేంద్రమంత్రులు, నేతల రాక



**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు కాగా.. కోడి పందేలు, ఎడ్ల పందేలతో పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఆయన నివాసంలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ వేడుకల్లో స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు, సినీనటుడు చిరంజీవి, ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, పీవీ సింధు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మోదీ వీక్షించారు. గాయని సునీత పాటలతోమిగతా 2లో..

## ప్రారంభమైన మహాకుంభమేళా

తొలిరోజే కోటిన్నరమంది పుణ్యస్నానాలు



**ప్రయాగ్‌రాజ్,ప్రజాక్షేత్రం:**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్ లో ప్రారంభమైన మహా కుంభమేళా కు తొలిరోజే భక్తులు పోటెత్తారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమంలో 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు. సోమవారంనాడు పుష్య పౌర్ణమి సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, మిగతా 2లో...

## సందడిగా కైట్ ఫెస్టివల్

- మూడు రోజుల పాటు పతంగుల పండగ
- 19 దేశాల నుంచి 47మంది పాల్గొన్న అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్
- చిన్న పెద్ద తేడా లేకుండా వేడుకల్లో పాల్గొన్న ప్రజలు





## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్

- ఎమ్మెల్యే సంజయ్‌పై దాడిపై కేసు నమోదు

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ని కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఓ న్యూస్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళు తుండగా 35 మంది పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్ నుంచి కరీంనగర్ తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ సన్నద్ధతపై నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సంజయ్ మాట్లాడే సమయంలో.. ఆయన పక్కనే కూర్చున్న కౌశిక్‌రెడ్డి మిగతా 2లో...

# కిషన్‌రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

మొదటిపేజీ తరువాయి

అలరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను కిషన్‌రెడ్డి అందజేశారు. ఎంపీలు లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, లక్ష్మణ్, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి , డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బీజేపీ నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అలాగే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతి రాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, సతీశ్ చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపీలు, పారిశ్రామికవేత్తలు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్ర మంత్రి నివాసానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

లేచి అభ్యంతరం తెలిపారు. 'ఈయనకు మైకు ఇవ్వొద్దు.. నువ్వు ఏ పార్టీవయా..?' అంటూ వేలెత్తి చూపిస్తూ మాటల దాడికి దిగారు. దీంతో డాక్టర్ సంజయ్ 'నీకేం సంబంధం.. నాది కాంగ్రెస్ పార్టీ.. నువ్వు కూర్చో' అన్నారు. ఈ క్రమంలో వాగ్వాదం పెరిగింది. ఒక దశలో సంజయ్ చేతిని కౌశిక్‌రెడ్డి తోసేశారు. అనంతరం కౌశిక్‌రెడ్డి పరుష పదజాలం వాడటంతో గొడవ పెద్దదై పరస్పరం తోసుకునే స్థాయికి చేరింది. అనూహ్య పరిణామానికి వేదికపై ఉన్న మంత్రులతో పాటు ప్రజాప్రతినిధులు నిర్ఘాంతపోయారు. పక్కనే ఉన్న రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్, విజయరమణారావులు వారించే యత్నం చేసినా కౌశిక్‌రెడ్డి వినలేదు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఆయనను బలవంతంగా సమావేశం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎమ్మెల్యే సంజయ్ ఫిర్యాదు మేరకు కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సమావేశంలో గందరగోళం, పక్కదారి పట్టించారని ఆర్డీవో మహేశ్వర్ ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. తన పట్ల దురుసుగా ప్రవర్తించారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లేశం ఇచ్చిన ఫిర్యాదుపై కౌశిక్‌రెడ్డిపై ఇంకో కేసును ÷ల్ చేశారు. ఈమేరకు వేర్వేరుగా మూడు కేసులను పోలీసులు నమోదు చేశారు.

# సందడిగా కైట్ ఫెస్టివల్

మొదటిపేజీ తరువాయి

సోమవారం సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో మంత్రులు పొన్న ప్రభాకర్, జూపల్లి కృష్ణారావులు ఈ ఉత్సవాలను ప్రారంభించారు.ప్రతి యేటా రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించే ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు ఈ పంతంగుల పండుగ జరుగనుంది. మకర సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ లో కలర్ ఫుల్ గా కైట్ ఫెస్టివల్ కొనసాగుతోంది. యువత కైట్స్ ఎగురవేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోనూ కైట్ అంట్ స్వీట్ ఫెస్టివల్ జరిగింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే ఈ ఫెస్టివల్లో 19 దేశాలకు చెందిన 47 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్ పాల్గొన్నారు. వివిధ రూపాల్లో ఉన్న పతంగులకు ఎగురవేసి సందడి చేశారు. స్పైడ్ మేన్, స్నేక్స్, బర్డ్స్ రూపాల్లో ఉన్న పతంగులు స్పెషల్ ఎట్రాక్షన్గా నిలిచాయి. మూడు రోజుల పాటు భాగ్య నగరవాసులను ఈ కైట్స్ కనువిందు చేయనున్నాయి. సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర టూరిజం, భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ 13 నుంచి జనవరి 15 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ కైట్ ఫెస్టివల్లో ఇండోనేషియా, ఆస్ట్రేలియా వంటి 19 దేశాలనుంచి47 మంది కైట్ ఫ్లైయర్స్ పాల్గొననున్నారు. 14 రాష్ట్రాల నుంచి 54మంది నేషనల్ ప్రొఫెషనల్ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు. కైట్ ఫెస్టివల్ తో పాటు స్వీట్ ఫెస్టివల్ కూడా నిర్వహిస్తున్నారు. నోరూరించే రకరకాల పిండివంటలు, స్వీట్స్ తో కూడిన వంటకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. దాదాపు 11 వందల వంటకాలు ఇందులో ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఐఏఎస్ స్మితా సబర్వాల్, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకు ఇళ్లు వస్తే కలెక్టర్లదే బాధ్యత

- మంత్రి కోమటిరెడ్డి సున్నితంగా హెచ్చరిక




ఖమ్మం,ప్రజాక్షేత్రం:

అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాల్సి ఉందని, భవనాలు ఉన్న వారికి ఇళ్లు ఇస్తే మొదటి బాధ్యులు కలెక్టర్ అవుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అర్హులైన వారికి ఇళ్లు రావాలన్నారు. అధికారులు, సిబ్బంది కీలక పాత్ర వహించాల్సి వుంటుంది.. అధికారులు, సిబ్బంది అలసత్వం ఉండొద్దు.. గ్రామాలు మీ ఇళ్లు అనుకుని పని చేయండి అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కొంచెం ఇంపా÷-టö÷ంట్ మీటింగ్ కారణంగా ఆలస్యంగా వచ్చానన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటనలు ఉంటాయని తెలిపారు. అక్రమాలు జరుగకుండా చూడాలన్నారు.అలాగే, ప్రజా పాలనలో ప్రజలు ఎంతో ఆశతో, నమ్మకంతో ఈ ప్రభుత్వాన్ని గెలిపించారు అని రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి తెలిపారు. వారి కోసం ఒక్కొక్కటిగా పని చేసి పెడుతున్నాం.. ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా లాంటి కార్యక్రమాలు జనవరి 26 నుంచి అమలు చేస్తామన్నారు. దీనికి గాను సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు.. దానికి మంత్రులు, అధికారులు అందరు హాజరయ్యారు.. ప్రతి అర్హుడైన పేదవాడికి న్యాయం జరిగేలా ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. అర్హుడైన ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తాం.. రెవెన్యూ మంత్రి కూడ ఖమ్మం జిల్లాకు చెందిన వాడే ఆయన దగ్గర ఉండి మరి మీకు ఇందిరమ్మ ఇళు ్ల ఇస్తారు.. 16 నుంచి 26 వరకు అధికారులు కష్టపడి, ప్రతి గ్రామానికి వెళ్ళి సర్వే చేయాలి.. పేదలకు ఇళ్లు అందేలా చూడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

# ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

ఖమ్మం,ప్రజాక్షేత్రం:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. పది వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే.. పాలేరుకు గోదావరి జలాలు వస్తాయన్నారు. ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలు సస్యశ్యామలం చేయాలన్నదే తన రాజకీయ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కావడంతోపాటు భద్రాచలంకి రైల్వే లైన్, కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ రావాలన్నారు. మీ కష్టాలు తెలుసు, మీ అవసరాలు సైతం తనకు తెలుసునన్నారు. అన్ని పనులు పూర్తి చేసి.. మీతో శబాష్ అనిపించుకుంటా నని.. అంతే తప్ప. ఛీ ఛీ అని మాత్రం అనిపించుకోనని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలోని రఘునాధపాలెం మండలం మంచుకొండ ఎత్తిపోతల పథకానికి తుమ్మలతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి తదితరులు శంకుస్థాపన చేశారు. అనంతరం వరుసగా మంత్రులు మాట్లాడారు. ఆ క్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ ఏడాది సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి గోదావరి జలాలను పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. పామాయిల్ సాగు చేయాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీలు స్థాపించి.. రైతులను రాజులుగా నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు. 46 మండలాలకు సాగు నీరు అందించే భాగ్యం తనకు దక్కిందంటూ మంత్రి తుమ్మల ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఒక్క రఘునాధ పాలెం మండలానికి సాగు నీరు ఇవ్వలేక పోయానన్న బాధ గతంలో ఉండేదని.. ఇప్పుడా ఆ బాధ సైతం తనకు లేదన్నారు. మీరు పామాయిల్ సాగు చేయండి.. ఉగాది నాటికి సాగు నీరు తీసుకు వచ్చి మీ మొక్కలు బతికిస్తాంటూ రైతులకు మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చి ఏడాది పూర్తియిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒకోక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. ప్రతిపక్షం అవాక్కులు చవాక్కులు పేలినా.. వాటిని పట్టించుకోకుండా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద వాడికి అభివృద్ధి సంక్షేమం అందజేస్తామన్నారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 2500 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. అపర భగీరధుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీకు మంత్రిగా ఉండటం అదృష్టమని పేర్కొన్నారు. మంత్రులమంతా సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను తక్కువ ఖర్చు రూ. 54 కోట్లతో 2,500 ఎకరాలకు సాగునీరు అందించనుండడం సంతోషంగా ఉందన్నారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తాము అమలు చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లాకు వ్యవసాయంతో పాటు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను మంత్రి తుమ్మల పట్టబట్టి మరి సాధించారన్నారు. సంక్రాంతి కానుకగా రఘునాధపాలెం ప్రజలకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఇవ్వాలని తుమ్మల పట్టుబట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మంత్రులమందరం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. రూ.1.8 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రంగా ఆయకట్టు నిర్మించినా.. సాగులోకి మాత్రం తీసుకు రాలేదన్నారు. రూ. లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మించి.. ఒక్క ఎకరాకు సైతం సాగు నీరు అందించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా రైతులు పంట పండించారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని ఆయన పేర్కొన్నారు.

# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:

ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్త య్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శిం చేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది.

ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

# ప్రారంభమైన మహాకుంభమేళా

మొదటిపేజీ తరువాయి

హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో వివిధ ఘాట్లు కిటకిలలాడాయి. మహాకుంభమేళా వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు. పుష్యమాస పౌర్ణమి రోజున త్రివేణి సంఘంలో పవిత్ర స్నానాల కోసం విచ్చేసి సాధువులు, కల్పవాసీలు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 'మహా కుంభమేళా తొలిరోజు సనాతన ధర్మాన్ని ఆచరించే 1.50 కోట్ల మంది స్వచ్ఛమైన త్రివేణీ జలాల్లో పవిత్ర స్నానాలు చేయడం ద్వారా ఈ పండుగను విజయవంతం చేశారు. ఇందుకు సహకరించిన మహాకుంభ మేళా అడ్మినిస్ట్రేషన్, ప్రయాగ్‌రాజ్ అడ్మినిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగరాజ్, స్వచ్ఛాగ్రహీలు, గంగా సేవాదూత్‌లు, కుంభ్ సేవక్లు, మత-సామాజిక సంస్థలు, వివిధ వాలంటీర్లు, మిత్రులు, మీడియా ప్రపంచం సహా మహాకుంభ్‌తో మమేకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలకు ధన్యవాదాలు తెలియజేస్తు న్నాను' అని యోగి పేర్కొన్నారు.'మహాకుంభ్' భిన్నత్వంలో ఏకత్వం సందేశాన్ని చాటుతూ భిన్న సంస్కృతులను ఏకం చేస్తోందని యోగి ఆదిత్యనాథ్ ఒక ట్వీట్‌లో అభివర్ణించారు. సాంస్కృతీ సమ్మేళనం ఎక్కడుంటుందో విశ్వాసం, సామరస్యం అక్కడే ఉంటుందన్నారు. ప్రయోగ్‌రాజ్ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. కాగా, తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగమంచు, తీవ్రమైన చలిగాలులు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా వేలాది మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలకు ఎంతో ఉత్సాహంగా తరలివచ్చారు. వయోభేదం లేకుండా అన్ని రంగాలకు చెందిన ప్రజలు పవిత్ర స్నానాలతో పులకించిపోయారు. భజనలు, జై గంగా మయ్యా నినాదాలు మధ్య 'మహాకుంభ్' అంగరంగ వైభవంగా మొదలైంది.

# తెలంగాణ పసుపు బోర్డు ఏర్పాటు

- చైర్మన్‌గా పల్లె గంగారెడ్డి నియామకం

న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా శుభవార్త అందించింది. నిజామాబాద్ కేంద్రంగా కొత్తగా పసుపు బోర్డ్ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి, పల్లె గంగారెడ్డిని పసుపు బోర్డు చైర్మన్‌గా నియమించినట్లు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎంపి బండి సంజయ్ ప్రయత్నం ఫలించి బోర్డు ఏర్పాటు జరిగింది. గతంలో స్పెసెస్ బోర్డు ఏర్పాటు చేయగా, ప్రత్యేకించి పసుపుబోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వచ్చింది. ఈ నిర్ణయంతో తెలంగాణలో పసుపు రైతుల క్రయ, విక్రయాలు, ప్రాసెసింగ్‌కు మరింత ప్రోత్సాహం లభించనుంది. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం జరగనున్నది. ఈ కార్యక్రమం తెలంగాణకు మరో ప్రాముఖ్యమైన మైలురాయి కానుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల, వ్యవసాయ శాఖల అధికారులు, పశ్చిమ రాష్ట్రాల ఇతర వ్యవసాయ సంబంధిత నాయకులు, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిసింది. ప్రారంభోత్సవం సందర్భంగా పసుపు రైతులకు సంబంధించి వ్యూహాలు, నూతన ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు, సహాయ కార్యక్రమాలను ప్రకటించే అవకాశం ఉంది. రైతులకు పసుపు విక్రయాలు, మార్కెట్‌కు ఉన్న అవరోధాలు, రుణాల వంటి అంశాలపై పలు ముఖ్యమైన చర్చలు జరగనున్నాయి. పసుపు రైతుల సమస్యలు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు కేంద్రం ఈ బోర్డు స్థాపించనుంది. తెలంగాణ రాష్ట్రంలో పసుపు



సాగులో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న నిజామాబాద్, కొమురంభీం ఇతర జిల్లాలలోని రైతులకు ఈ బోర్డు ద్వారా మరింత సాయం అందనుంది. కేంద్ర ప్రభుత్వం పసుపు పంటను ఒక ప్రత్యేకమైన పరిశ్రమగా భావించి, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ఈ బోర్డు ఏర్పాటును ప్రకటించింది. మరోవైపు ప్లలె గంగారెడ్డి రైతు సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి. ఆయన వ్యవసాయ రంగం మీద అవగాహన, పసుపు రైతుల సమస్యలను అర్థం చేసుకోవడంలో అనుభవం ఉన్న వ్యక్తి కావడంతో ఆయన నియామకాన్ని కేంద్రము సమర్థించింది. ఆయన మార్కెట్ ప్రవర్తన, గుణాత్మక అభివృద్ధిపై అనేక మార్గదర్శకాలపై అభిప్రాయం వెల్లడించారు. పసుపు బోర్డు ఏర్పాటు ద్వారా రైతులకు అనేక కొత్త అవకాశాలు రానున్నాయి. రైతులు పసుపు పంటను మరింత మంచి ధరలలో విక్రయించేందుకు మరింత సహాయాన్ని అందుకుంటారు. దీంతోపాటు పసుపు ప్రాసెసింగ్, ఎగుమతుల ప్రోత్సాహం, నూతన టెక్నాలజీలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచడం వంటి అంశాలపై రైతులకు మరింత అవగాహన పెరుగుతుంది. ఈ కొత్త బోర్డు ఏర్పాటుతో రైతులకు మంచి అవకాశం దక్కనుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అనేక మంది రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పండుగ వేళ అదిరిపోయే న్యూస్..

హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

సంక్రాంతి పండుగ వేళ తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.. తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. గణతంత్ర దినోత్సవం ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత రేషన్ కార్డులు జారీ కానున్నాయి. దీంతో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉన్న వినతుల పరిష్కారం కోసం సర్కారు ముందడుగు వేసినట్లయింది. కొత్త రేషన్ కార్డుల మంజూరుతోపాటు.. పాత రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు.కేబినెట్ సబ్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత కుల గణన సర్వే ఆధారంగా చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, కమిషనర్లకు క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం పంపిస్తారు. మండల స్థాయిలో ఎంపీడీవో, యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శిస్తారు.. ఈ సందర్భంగా చదివి వినిపించి చర్చించిన తర్వాత కొత్త రేషన్ కార్డులకు ఆమోదం లభించనుంది.దీంతోపాటు.. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఆహార భద్రత కార్డుల్లో సభ్యుల చేర్పులు, మార్పులు సైతం జరగనున్నాయి. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి పౌరసరపరఫరాల శాఖ కొత్త ఆహార భద్రత కార్డులు జారీ చేయనుందని అధికారిక ఉత్తర్వుల్లో తెలిపారు.

# సంక్రాంతి ముసుగులో నిబంధనలు ఉల్లంఘన

- ఆర్‌టిఎ తనిఖీల్లో ప్రైవేట్ ట్రావెల్స్‌పై 300 కేసులు




హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

సంక్రాంతి నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్‌పై రవాణాశాఖ కొరడా ఝుళిపించింది. గత నాలుగు రోజులుగా రవాణాశాఖ తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, నిజామాబాద్, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాల్లో 12 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టింది.హైదరాబాద్ నగరంలోని ఎల్బీ నగర్, ఆరాంఘర్ వద్ద తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతోన్న ప్రైవేట్ ట్రావెల్స్‌పై 300లకు పైగా కేసులు నమోదు చేసినట్లు రవాణాశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ఇష్టారాజ్యంగా ప్రయాణికుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు వస్తున్నాయని..ఆ నేపథ్యంలో విస్తృత తనిఖీలు చేపట్టామన్నారు. వీటితో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

# జనసేన కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

గుంటూరు, ప్రజాక్షేత్రం:

తెనాలిలోని జనసేన కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.. జనసేన పార్టీ కార్యాలయంలో భోగి మంటలను వెలిగించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. భోగి వేడుకల్లో వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం ఆనందంతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటున్నాం.. గత నాలుగైదు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న రైతాంగానికి కూటమి ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు.. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన 1674 కోట్ల బకాయిలను కోటం ప్రభుత్వం రాగానే వారి ఖాతాలో జమ చేశాము.. రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే వారి ఖాతాల్లో నగదు జమ చెయ్యటం ద్వారా ముందుగానే సంక్రాంతి వచ్చిందని భావన రైతులు వ్యక్తం చేశారని తెలిపారు.

# మీకు ఆరోగ్య శ్రీ కార్డు లేదా..?

- ఆన్‌లైన్‌లోనేదరఖాస్తు చేసుకోవచ్చు.
- అర్హత, దరఖాస్తు విధానం ఎలా అంటే..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 13 ( ప్రజాక్షేత్రం ):**

పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు ఏర్పాటు చేసిన ఆరోగ్య శ్రీ పథకం కార్డులు ప్రస్తుతం డిజిటల్ కార్డులుగా మెరుగుదిద్దుకున్నాయి. దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి.. కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం ఆరోగ్య శ్రీ. పేద, మధ్య తరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తోంది. అయితే తెలంగాణ ప్రభుత్వం.. ఈ పథకానికి సంబంధించి కొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేసేందుకు సిద్ధమవుతోంది. ఆరోగ్య శ్రీ కార్డు లేని వారు.. ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో చూద్దాం. ఆరోగ్యశ్రీ తెలంగాణకు ఎలా లాగిన్ అవ్వాలి మొదట ఆరోగ్యశ్రీ తెలంగాణ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఆ తర్వాత ఓపెన్ అయిన పేజీ కుడి ఎగువ మూలలో ఉన్న “లాగిన్ ” బటన్‌పై క్లిక్ చేయాలి. మీ లాగిన్ ఆధారాలను (యూజర్ పేరు మరియు పాస్‌వర్డ్) నమోదు చేసి.. “లాగిన్ ” బటన్‌పై క్లిక్ చేయాలి.ఒకవేళ మీకు లాగిన్ ఖాతా లేకుంటే.. మీరు లాగిన్ పేజీలో “సైన్ అప్ ” బటన్‌పై క్లిక్ చేసి.. కొత్త ఖాతాను సృష్టించడానికి ప్రాంప్ట్‌లను అనుసరించడం ద్వారా న్యూ అకౌంట్?ను క్రియేట్ చేసుకోవచ్చు.తెలంగాణలో ఆరోగ్యశ్రీ కార్డు కోసం ఎలా అప్లై చేసుకోవాలంటే.. ? ఇప్పుడు ముందుగా “లాగిన్ ”కావాలి.వెబ్?సైట్?లోకి వెళ్లిన తర్వాత “న్యూ ఎన్రోల్మెంట్ ” ట్యాబ్‌పై క్లిక్ చేయాలి. (సైన్ అప్ అందుబాటులోకి వచ్చిన తర్వాత)అప్పుడు ఓపెన్ అయిన ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్‌లో అవసరమైన వ్యక్తిగత, కుటుంబ వివరాలను నమోదు చేయాలి. అలాగే మీరు గుర్తింపు, నివాస రుజువును అందించాలి. గుర్తింపు రుజువు, నివాస రుజువు, ఆదాయ రుజువు (వర్తిస్తే) సహా అవసరమైన పత్రాల స్కాన్ చేసిన కాపీలను అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత దరఖాస్తు ఫారమ్?ను సమర్పించి.. వెరిఫికేషన్ ప్రాసెస్ పూర్తయ్యే వరకు వేచి ఉండాలి.చివరగా అప్లికేషన్ ఆమోదించబడిన తర్వాత.. మీరు మీ ‘ఆరోగ్యశ్రీ కార్డు’ను అందుకుంటారు.అప్పుడు ఈ కార్డుతో ఆరోగ్య శ్రీ తెలంగాణ పథకం కింద అందించే ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను పొందవచ్చు.

**అర్హతలు ఇవే**

%రాష్ట్రంలో ఎవరైనా ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ప్రోగ్రామ్‌కు అర్హత సాధించడానికి కొన్ని ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి. తెలంగాణలో శాశ్వతంగా నివాసిస్తున్న వారు ఈ స్కీమ్?కు అర్హులు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వ్యక్తులు లేదా ప్రభుత్వం ద్వారా బలహీనంగా గుర్తించబడిన వారు. ప్రభుత్వం జారీ చేసిన చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు ఉన్న వ్యక్తులు. ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సిఫార్సు చేయబడిన వ్యక్తులు. ఈ సాధారణ అర్హత అవసరాలతో పాటు, వివిధ రకాల వైద్య విధానాలు లేదా చికిత్సలకు నిర్దిష్ట అర్హత ప్రమాణాలు వర్తించవచ్చు. అయితే మీరు తెలంగాణ ఆరోగ్య శ్రీ పథకానికి(తెలంగాణ ఆరోగ్యశ్రీ ) అర్హులో కాదో నిర్ధారించడానికి ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ లేదా ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వాటిని సంప్రదించడం ద్వారా కూడా మీరు ఈ పథకానికి అర్హులో కాదో తెలుసుకోవచ్చు. ఇది చాలా అవసరం. మీరు ఈ పథకానికి అర్హులైతే.. ఆరోగ్య శ్రీ తెలంగాణ పోర్టల్?మీకు ఆరోగ్య శ్రీ కార్డు లేదా..?ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చుఅర్హత, దరఖాస్తు విధానం ఎలా అంటే.. పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు ఏర్పాటు చేసిన ఆరోగ్య శ్రీ పథకం కార్డులు ప్రస్తుతం డిజిటల్ కార్డులుగా మెరుగుదిద్దుకున్నాయి. దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి.. కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం ఆరోగ్య శ్రీ. పేద, మధ్య తరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తోంది. అయితే తెలంగాణ ప్రభుత్వం.. ఈ పథకానికి సంబంధించి కొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేసేందుకు సిద్ధమవుతోంది. ఆరోగ్య శ్రీ కార్డు లేని వారు.. ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో చూద్దాం.ఆరోగ్యశ్రీ తెలంగాణకు ఎలా లాగిన్ అవ్వాలిమొదట ఆరోగ్యశ్రీ తెలంగాణ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి.ఆ తర్వాత ఓపెన్ అయిన పేజీ కుడి ఎగువ మూలలో ఉన్న “లాగిన్ ” బటన్‌పై క్లిక్ చేయాలి.మీ లాగిన్ ఆధారాలను (యూజర్ పేరు మరియు పాస్‌వర్డ్) నమోదు చేసి.. “లాగిన్ ” బటన్‌పై క్లిక్ చేయాలి.ఒకవేళ మీకు లాగిన్ ఖాతా లేకుంటే.. మీరు లాగిన్ పేజీలో “సైన్ అప్ ” బటన్‌పై క్లిక్ చేసి.. కొత్త ఖాతాను సృష్టించడానికి ప్రాంప్ట్‌లను అనుసరించడం ద్వారా న్యూ అకౌంట్‌ను క్రియేట్ చేసు కోవచ్చు. తెలంగాణలో ఆరోగ్యశ్రీ కార్డు కోసం ఎలా అప్లై చేసుకోవాలంటే.. ఇప్పుడు ముందుగా “లాగిన్ ” కావాలి. వెబ్‌సైట్‌లోకి వెళ్లిన తర్వాత “న్యూ ఎన్రోల్మెంట్ ” ట్యాబ్‌పై క్లిక్ చేయాలి. (సైన్అప్ అందుబాటులోకి వచ్చిన తర్వాత) అప్పుడు ఓపెన్ అయిన ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్‌లో అవసరమైన వ్యక్తిగత, కుటుంబ వివరాలను నమోదు చేయాలి.అలాగే మీరు గుర్తింపు, నివాస రుజువును అందించాలి. గుర్తింపు రుజువు, నివాస రుజువు, ఆదాయ రుజువు (వర్తిస్తే) సహా అవసరమైన పత్రాల స్కాన్ చేసిన కాపీలను అప్‌లోడ్ చేయాలి.ఆ తర్వాత దరఖాస్తు ఫారమ్?ను సమర్పించి.. వెరిఫికేషన్ ప్రాసెస్ పూర్తయ్యే వరకు వేచి ఉండాలి.చివరగా అప్లికేషన్ ఆమోదించబడిన తర్వాత.. మీరు మీ ‘ఆరోగ్యశ్రీ కార్డు’ను అందుకుంటారు.అప్పుడు ఈ కార్డుతో ఆరోగ్య శ్రీ తెలంగాణ పథకం కింద అందించే ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను పొందవచ్చు.

# కొత్తవలస పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**విశాఖపట్నం,జనవరి 13(ప్రజాక్షేత్రం):**

కొత్తవలస, పాతికేళ్ల తరువాత ఆ నాటి విద్యార్థులు ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒక్క చోట కు చెరీ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. , ఆడుతూ పాడుతూ ఆ నాటి మధుర స్మృతులను, చిలిపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. తమకు ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి గౌరవించుకున్నారు. కొత్తవలస మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 1998-99లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆదివారం కొత్తవలస హైస్కూల్ సమీపంలోని ఓ ప్రయివేట్ కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొత్తవలస పూర్వ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు మాస్టారు, జగన్నాథం మాస్టారు, దేముడు మాస్టారు, రామునాయుడు మాస్టారు, సావిత్రి టీచర్, రాజేశ్వరి టీచర్ తో పాటూ ప్రస్తుతం జామి మండల విద్యాశాఖ అధికారిణిగా పనిచేస్తున్న బియశ్రీ టీచర్, కొత్తవలస హైస్కూల్లో డ్రిల్ టీచర్ పాపా మేడమ్ తదితరులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలనందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ... తమవద్ద చదువుకున్న విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా ఉన్నత స్థాయికి ఎదిగడం, చాలా సంతోషంగా ఉందన్నారు.కుటుంభంతో సంతోషకరమైన జీవనం సాగించడం ఆనందదాయకంగా ఉందన్నారు. 25ఏళ్ల క్రితం చదువుచెప్పిన తమను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి మళ్ళీ అప్పటి రోజులను గుర్తుచేశారంటూ వారు హర్షం వ్యక్తం చేశారు. గురువులను గౌరవించాలనే గొప్ప సాంప్రదాయాన్ని నేటి తరానికి చాటిచెప్పడం ఎంతో అవసరమని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. మిత్రులంతా వారి వారి చిరునామాలు సేకరించారు. డాన్సులు, ఆట పాటలతో సరదాగా గడిపారు. కష్ట సుఖాల్లో ఉన్న మిత్రులను ఆపద వేళ ఆదుకునేందుకు, పాఠశాల అభివృద్ధికి సహాయ నిధిని సమకూర్చేందుకు నిర్ణయించారు. హైదరాబాద్, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం వంటి సుదూర ప్రాంతాల నుంచీ మిత్రులు రావటంతో తమ 25ఏళ్ల సుదీర్ఘకాల కలయిక ప్రత్యేకత సంతరించుకుందంటూ పలువురు సంతోషం వ్యక్తం చేశారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలు నెమరేసుకుని ఉబ్బి తబ్బిబయ్యారు.




ఇప్పటి వరకు సుమారు 12సార్లు ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నామని తెలిపారు. తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు పొందారు. 25ఏళ్ల క్రితం చదువుకున్న విద్యార్థులు సుమారు 120మంది కలుసుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. కుశల ప్రశ్నలు వేసుకొని క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు.

# అంబేద్కర్‌ను అవమానపరిచిన అమిత్ షా రాజీనామా చేయాలి..

- జై బాపూజీ జై భీం జై సంవిధాన నినాదం బ్రోచర్ ఆవిష్కరణలో వైఎస్ షర్మిల

**విశాఖపట్నం,జనవరి 10(ప్రజాక్షేత్రం):**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం జగదాంబ జంక్షన్ ఎల్లమ్మ తోట వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై బాపూజీ జై భీం జై సంవిధాన నినాదం బ్రోచర్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నిండు పార్లమెంటు సభలో హోమ్ మినిస్టర్ అమిత్ షా, అంబేద్కర్ను హేళన చేస్తూ వాఖ్యానాలు చేయగా, బిజెపి ఎంపీల నవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని జపం చేస్తుందని, ఎందుకు జపం చేయకూడదని ఆమె బిజెపి నేతలను ప్రశ్నించారు. అంబేద్కర్ రాజ్యాంగమే ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుందని, దేశంలోని అన్ని వర్గాల వారికి ఓటు హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. భిన్న మతాలు కులాలను ఒకటిగా చేసింది ఆ రాజ్యాంగమే అన్నారు. అందరూ సమానంగా స్వేచ్ఛగా గౌరవంగా బ్రతకడానికి అంబేద్కర్ రాజ్యాంగమే కారణమని స్పష్టం చేశారు. అటువంటి రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ ని కాంగ్రెస్ జపం చేస్తే తప్పేంటని, మీరు ఎందుకు జపం చేయట్లేదని నిలదీశారు. ప్రపంచమంతా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తుంది అంటే దానికి అంబేద్కర్ కారణమన్నారు. అమిత్ షా వాక్యాలను జగన్, పవన్, కళ్యాణ్ చంద్రబాబు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కనీసం మన ఎంపీలు కూడా ప్రశ్నించలేదన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి మోడీ వెన్నుపోటు పొడిచారని, 10 సంవత్సరాల ప్రత్యేక హోదా ఇస్తామని వంచన చేశారన్నారు. అటువంటి మోడీతో టీడీపీ జనసేన పొత్తు పెట్టుకున్నారని, విశాఖ సభలో స్టీలు కాపాడతామని, ప్రత్యేక హోదా ఇస్తామన్నారని కనీసం అడగలేకపోయారన్నారు. జగన్ పరిస్థితి అంతేనని, బిజెపితో అక్రమ సంబంధం పెట్టుకున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి బిజెపి మతతత్వ పార్టీ అని, మతం కులం పేరుతో పిచ్చి పెట్టేదని గుర్తించి వ్యతిరేకించే వారని, అది జగన్ కు



తెలియదా అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు, వ్యవస్థలను బిజెపి తమ గుప్పిట్లో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలను కక్ష సాధింపుకు పాల్పడుతుందన్నారు. బిజెపి అధికారంలో కొనసాగితే రాజ్యాంగాన్ని మార్చేసి, రిజర్వేషన్ తీసేసి, ప్రభుత్వ రంగ సంస్థలను అదానీకి అప్ప చెప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అమిత్ షా క్షమాపణ చెప్పి, రాజీనామా చేయాలని, లేనిపక్షంలో మోడీ అతనిని భర్త రఫ్ చేయించాలని డిమాండ్ చేశారు. లోక్ సభ ఎంపీ, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్కం ఠాగూర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఉపయోగించుకుని అమిత్షా హోమ్ మినిస్టర్ అయ్యారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వేగి వెంకటేష్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు లక్కరాజు రామారావు, మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మ రాజు, మహిళా నాయకురాలు దండి ప్రియాంక,అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి క్రీడలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

- గడ్డం వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి,వేముల నాగరాజు
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



**వలిగొండ,జనవరి 13 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించి గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులను ఎంపిక చేసి ఉన్నత స్థాయి క్రీడలకు ఎదిగే విధంగా ప్రోత్సహించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. యువతను క్రీడలను ప్రోత్సహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి, కోమటిరెడ్డి లక్ష్మిరెడ్డి,జక్క వెంకట్రెడ్డి,కళ్లెం సుదర్శన్, వాకిటి వెంకట్రెడ్డి,చంద్రమౌళి నరసింహ రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి,సతీష్,మధు,రవి,వినోద్ ప్రశాంత్ సతీష్ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా కబడ్డీ జట్టును అభినందించిన ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం,జనవరి 13(ప్రజాక్షేత్రం):**

ఈ నెల కర్నూల్ జిల్లాలో 3,4,5 తేదీలలో జరిగిన ఎం. రంగారావు మెమోరియల్ 50 వ అంతర్ జిల్లాల బాలబాలికల కబడ్డీ పోటీలలో ఫైనల్స్ లో బాలికల విభాగం లో విశాఖ జట్టు కర్నూల్ జట్టు పై 10పాయింట్ల తేడాతో ప్రధమ స్థానం సాధించింది.అదే విధంగా బాలుర విభాగం లో ఫైనల్స్ లో విశాఖ జిల్లా జట్టు కర్నూల్ జట్టుమీద 12పాయింట్స్ తేడా తో ప్రధమ స్థానం సాధించి విశాఖ బాలబాలికల జట్టు ఛాంపియన్ షిప్ సాధించారు.ఈ సందర్భంగా క్రీడాకారులుకి శివాజిపాలెం విశాఖ సౌత్ ఎమ్మెల్యే ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ తన స్వగ్రామం లో క్రీడాకారులుని అభినందనలు తెలియజేసారు. మరిన్ని విజయాలు సాధించాలని, తమవంతు సహాయ సహకారాలు ఎల్లపుడూ వుంటాయని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఊరుకుటి శ్రీనివాసరావు, ఎం ఉమా శంకర్ బాబు, వి బాబురావు, ఎం గణపతి రావు,న. ప్రకాష్, పి కోటేశ్వరరావు సెక్రటరీ,పి సత్యనారాయణ, శివ, సత్యనారాయణ, కృష్ణ,కోచ్ వసంత్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## వెల్మకన్నె గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




**గట్టుపల్,జనవరి 13(ప్రజాక్షేత్రం):**

వెల్మకన్నె గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గట్టుప్పల మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ యువకులు క్రీడా ఉత్సవంతో అందరూ ఏకతాటిపై ఐక్యమత్యంతో ఉండాలని క్రీడా స్ఫూర్తిని చాటుతూ యువకులకు రూ.10,000 ఆర్థిక సాయం చేసి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, శరీర దారుఢ్యాన్ని కాపాడుకోవాలని, సంక్రాంతి పండుగ సందర్భంగా అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

- మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 13( ప్రజాక్షేత్రం):**

బంట్వారం మండల పరిధిలోని బంటారం గ్రామానికి చెందిన భూషణ్ గారి.మానెమ్ 60000 ,మరియు యాచారం చెందిన పెంటయ్య 60,000 ఈ ఇద్దరి కుటుంబాలకు తెలంగాణ స్పీకర్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్, మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, యువ నాయకుడు దోరేటి సుధాకర్, రాష్ట్ర యువజన జనరల్ సెక్రెటరీ హరీశ్వర్ రెడ్డి, సిద్ధిరాములు, వెంకటయ్య, పాల్గొన్నారు.

# వనపర్తిలో సీఎం సోదరుడి సందడి

- స్నేహితులు, శ్రేయోభిలాషులను ఆప్యాయంగా పలకరించిన తిరుపతిరెడ్డి



**వనపర్తి జనవరి 13(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి సోమవారం సంక్రాంతి పండగ జరుపుకునేందుకు కొత్తకోటకు వచ్చారు. చిన్నప్పటి నుంచి వనపర్తి పెరిగిన ప్రాంతం కావడంతో ఆ అభిమానంతోనే వనపర్తికి వచ్చిన తిరుపతిరెడ్డి కుటుంబ సమేతంగా శ్రీరంగాపురం లోని శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకుని శ్రీ రంగనాయక గోదాదేవి కళ్యాణ మహోత్స వంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ కమిటీ, అర్చకులు తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులను పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. స్వామివారి పుష్పాహారం అలంకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కొత్తకోటలోని మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్ర నాథ్ రెడ్డి నివాసంలో వదిలి వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో గోనూరు యాదగిరి స్మార కార్థం నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను తిలకించారు. అనంత రం రాజనగరం రామకృష్ణే శ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు.

**పెరిగిన ప్రాంతంపై తగ్గని మమకారం**

సీఎం సోదరుడు అయినప్పటికీ పెరిగిన ప్రాంతం పై మమ కారం తగ్గకపోవడంతో వనపర్తిలో గడిపేందుకు రావడం పట్ల తిరుపతిరెడ్డి స్నేహితులు, శ్రేయోభిలాషులు, రేవంతు స్నేహితులు అందరూ పెద్ద సంఖ్యలో ఆయనను కలి సేందుకు వచ్చారు. అందరితో కలవిడిగా మాట్లాడుతూ అలనాటి మధుర జ్ఞాపకాలను, చిలిపి సంభాషణలను నెమరు వేసుకుంటూ ఆప్యాయంగా, ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలోనే పలువురు ఆయనతో ఫోటోలు, సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాసగౌడ్, తిరుపతి రెడ్డి చిన్ననాటి మిత్రుడు రమేష్ చంద్ర, సురేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, ఎలక్ట్రికల్ వెంకట్, యాపర్ల రామ్ రెడ్డి, సతీష్ యాదవ్, శ్రీహరిరాజు, గోనూరురాజుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహాకారంతో తాండూరు అభివృద్ధి

- తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి
- 11వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**తాండూరు, జనవరి 13(ప్రజాక్షేత్రం)**

తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహాకారంతో మున్సిపల్ అభివృద్ధి చెందుతోందని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 11వ వార్డులో డీఎంఎస్టీ నిధులు రూ.28లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి వార్డు కౌన్సిలర్ నీరజా బాల్ రెడ్డితో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారాంతో పట్టణంలోని అన్ని వార్డులు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.పార్టీలకతీతంగా అన్ని వార్డులకు ఎమ్మెల్యే నిధులు కేటాయించారని అన్నారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజల అవసరాలను బట్టి అభివృద్ధి పనులు జరగడంతో స్తానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మున్సిపల్ రూపురేఖలు మారుస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బంటు వేణుగోపాల్, రాము, నర్సింలు, సిద్దు, వెంకట్ రెడ్డి, నరేందర్ తదితరులు ఉన్నారు.

## పందెం రాయుళ్లపై కేసు నమోదు

- ఎస్సై యుగంధర్ రెడ్డి



**వనపర్తి జనవరి 13(ప్రజాక్షేత్రం):**

మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామ శివారులో పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వివిధ గ్రామాల నుంచి పందెం రాయుళ్లు పందెం కోళ్ళతో మద్దిగట్ల శివారుకు చేరుకొని బెట్టింగులు పెడుతూ ఆడుతుండగా సమాచారం అందుకున్న ఎస్సై యుగంధర్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి 13 మంది పందెం రాయులను అదుపులోకి తీసుకోవడంతో పాటు 6 కోళ్లు,5 బైకులు, 9 సెల్ ఫోన్లు, 20,600 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాచాల

**వనపర్తి జనవరి 13 (ప్రజాక్షేత్రం):**



తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో కుటుంబ సభ్యుల తో కలిసి శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారు ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ పర్వదినాన శ్రీవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

## చిలుకవాగు కల్వర్టులోకి దూసుకెళ్లిన బైకు

- అదుపుతప్పి పడిపోయిన యువకుడు
- వ్యక్తిని, బైకును వెలికి తీసిన స్థానికలు
- తాండూరు ఫ్లైఓవర్ బ్రిడ్జీ వద్ద ఘటన

**తాండూరు, జనవరి 13(ప్రజాక్షేత్రం)**



బైకు అదుపు తప్పడంతో ఓ యువకుడు చిలుక వాగు కల్వర్టులోకి దూసుకెళ్లాడు. ఈ ఘటన తాండూరు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణం నుంచి కోడంగల్ వైపు ఓ యువకుడు బైకు పై వెళుతున్నాడు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న జాతీయ రోడ్డు పనుల్లో భాగంగా బ్రిడ్జీ సమీపంలోని చిలుక వాగు కల్వర్టు పనులు చేస్తున్నారు. అయితే బైకుపై వెళుతున్న యువకుడు కల్వర్టు వద్ద ఎలాంటి బారికేడ్లు లేకపోవడంతో అదుపుతప్పి బైకుతో పాటు వాగులో పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే యువకున్ని, బైకును బయటకు తీశారు. యువకునికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కల్వర్టు పనులు చేపడుతున్న అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు వాపోయారు. పనుల వల్ల ఎలాంటి బారికేడ్లు ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా కల్వర్టు వద్ద జాగ్రత్తలు చేపట్టాలని కోరారు.

## బీజేపీ జిల్లా అధ్యక్ష రేసులో ఈ ముగ్గురు..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 13( ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా అద్యక్ష రేసులో తుది జాబితాలో ఈ ముగ్గురు ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. మూడు రోజుల్లో వికారాబాద్ జిల్లా అద్యక్షుడి నియామకం పూర్తి కానున్న నెపద్యంలో పైనల్ లిస్ట్ లో మాజీ జిల్లా అద్యక్షుడు సదానందరెడ్డి,కోటిగారి శివరాజ్ అదే విదంగా డాక్టర్ కోప్పుల రాజశేఖర్ రెడ్డిలు తుది జాబితాలో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం... పార్టీలో అభిప్రాయ సేకరణ ఇప్పటికే ముగిసిన నేపథ్యంలో పండుగ తర్వాత వారం రోజుల్లో కొత్త జిల్లా అధ్యక్షుడిని ప్రకటిస్తారని ఉన్నత స్థాయి వర్గం స్పష్టం చేస్తుందని ముఖ్యనాయకులు చర్చించుకుంటున్నారు...




## ఘనంగా గోదారంఘనాథ కళ్యాణ మహోత్సవం

**నిజామాబాద్, జనవరి13(ప్రజాక్షేత్రం):**



నందిపేట్ మండల పరిధిలోని కుదన్ పూర్ గ్రామంలో అంగ రంగ వైభవంగా సోమవారం గోదాదేవి కల్యాణోత్సవంన్ని ఘనంగా జరిపారు.హనుమాన్ మందిరం నుండి సన్నాయి వాయిద్యాలతో డబ్బు సప్పులతో మంగళహారతులతో అమ్మవారిని వెంకటేశ్వర స్వామి గుడి వరకు పల్లకిలో ఎదుర్కొని వందలాది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా శ్రీ గోదారంఘనాథ కళ్యాణాన్ని ఘనంగా జరిపారు.ఈ కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అక్షంతలు వేసి వారికి తోచిన విధంగా కానుకలు ఇచ్చి అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉదయం నుండి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణం జరిపామని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించామని,గత మూడు సంవత్సరాల నుండి ఈ కల్యాణోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నామని తెలిపారు. ముఖ్యఅతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్వామివారి కల్యాణోత్సవానికి హాజరయ్యారు.అలాగే మానాల మోహన్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ చైర్మన్ నర్సయ్య,భూమన్న,మల్కారెడ్డి,లక్ష్మణ్,ప్రసాద్,రవిగౌడ్,గంగాధర్,సాయిలు,గంగమల్లు హరీష్,పోతన్న,సభ్యులు అలాగే గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు క్యాషియర్ మల్కారెడ్డి, హాబీబ్,సాయన్న,నవీన్, భోజన్న, సుబ్బారావు,రాజన్న భక్తులు మహిళలు గ్రామ యువకులు తదితరులు హాజరయ్యారు.

## మాందాపురంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం

**వలిగొండ,జనవరి 13 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో అంగరంగ వైభవంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు.స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సోలిపురం వెంకటరెడ్డి భాగ్యరేఖ దంపతులు పాల్గొని సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, సోలిపురం ఉపేందర్రెడ్డి, సోలిపురం నారాయణరెడ్డి, సేనాధిపతి వెంకటరమణాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రంగుల హరివిల్లు

- గ్రామ పెద్దలు యువకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.
- ముఖ్య అతిథులుగా మజరైన తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎన్. నారాయణరెడ్డి



**పెద్దేముల్ జనవరి 13(ప్రజాక్షేత్రం)**

పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి గ్రామంలో గ్రామ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో గ్రామంలోని మహిళలు, యువతులు భారీ ఎత్తున పాల్గొని, స్వామి వివేకానంద విగ్రహం నుండి గ్రామంలోని రోడ్ల వెంబడి రంగురంగుల ముగ్గులతో రంగరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.. తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు వేసే రంగవల్లులను దగ్గర నుండి వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా సంక్రాంతి ముగ్గులని వారు అన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన గందె సంగీత, శిరీష, వడ్ల శ్రీవాణి లకు.. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, బాల్ రెడ్డి, నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజేందర్, కిరణ్,మున్న, మహేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, మల్లేశం, శాంతి కుమారి, ఆనందం, కృష్ణారెడ్డి, భీమప్ప, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### గాలి పటాలు ఎగురవేసిన

## డీఎస్పీ, బాలకృష్ణారెడ్డి

- పాల్గొన్న ఎస్ఐలు, పోలీసు సిబ్బంది



**తాండూరు, జనవరి 13(ప్రజాక్షేత్రం)**

శాంతిభద్రతలు, అసాంఘీక కార్యక్రమాలను అరికట్టడంలో నిత్యం పనిచేసే పోలీసులు సోమవారం ఆట విడుపు పొందారు. భోగీ పండగ సందర్భంగా తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గాలి పటాలు ఎగురవేశారు. పట్టణంలోని విలియమూన్ స్కూల్ మైదానంలో పోలీసులు సందడి చేశారు. డీఎస్పీ బాలకృష్ణారెడ్డితో పాటు సబ్ డివిజన్లోని కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి, బషీరాబాద్ ఎస్ఐ శంకర్ తో పాటు వివిధ పోలీస్టేషన్ అధికారులు, సిబ్బంది గాలి పటాలు ఎగురవేశారు. ఉత్సహాంగా గాలి పటాలు ఎగురవేస్తూ కల్లాస్.. లూటీ.. అంటూ కేకలు వేస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడతూ సంస్కృతి సంప్రదాయమైన సంక్రాంతి పండగను అందరు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండగ పూట ఎలాంటి విషాధాలు జరగకుండా పిల్లలపై దృష్టిసారించాలని సూచించారు. సబ్ డివిజన్ లోని పోలీసు అధికారులు, సిబ్బందికి, ప్రజలకు పండగ శుభకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

- బంట్వారం కానిస్టేబుల్ పరమేశ్వర్




**వికారాబాద్, జనవరి 13 ( ప్రజాక్షేత్రం):**

బంట్వారం మండల పరిధిలోమగ్రాస్పల్లి గ్రామంలో ఇటీవల కాలంలో అకాల మరణం చెందినాడు, ఈ విషయం తెలుసుకుని కానిస్టేబుల్ పరమేష్ మరొకసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అంజిలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బంట్వారం కానిస్టేబుల్ పరమేశ్వర్,బంట్వారం మండల పరిధిలోని మంగ్రాస్ పల్లి గ్రామానికి చెందిన అంజిలయ్య కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, ఈ సందర్భంగా కానిస్టేబుల్ పరమేశ్వర్ మాట్లాడుతూ,, బీదవారికి తన వంతుగా ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించాలనే ఆలోచనతో ఈ సహాయం చేశాను అన్నారు, ఈ కార్యక్రమంలో అంజిలయ్య ఫ్రెండ్స్ దోరేటి సుధాకర్, నజీమ్, నరేందర్, శేఖర్, తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి పండుగ వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- నగలు ధరించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.
- గాలిపటాలు ఎగరేసే సమయంలో చైనా మాంజా వినియోగించొద్దని ఎస్సై శ్రీశైలం యాదవ్ వెల్లడి.




**వికారాబాద్, జనవరి 13(ప్రజాక్షేత్రం):**

సంక్రాంతి పండుగ వేళలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బంట్వారం ఎస్సై శ్రీశైలం యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సంక్రాంతి పండుగ సమయంలో ఊర్లలోకి వెళ్ళేటప్పుడు పక్కింటి వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా పోలీసులకు కూడా తప్పకుండా తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా విలువైన నగలు, ఆభరణాలను భద్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. పండుగ పర్వదినాన ఇండ్ల ముందు ముగ్గులు వేసే క్రమంలో మహిళలు నగలు ధరించరాదని వెల్లడించారు. ముఖ్యంగా ఒంటరిగా ముగ్గులు వేయకుండా, తోడు ఉండే విధంగా చూసుకోవాలని వారు తెలిపారు. ఎందుకంటే పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతున్నారని తద్వారా దొంగల నుండి ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉంటుందని స్పష్టికరించారు. ఈ క్రమంలో పండుగ దినాన గాలిపటాలు ఎగురవేసే పిల్లల, పెద్దలు చైనా మాంజా ఉపయోగించరాదని ఆయన అన్నారు. అనవసరంగా కొద్దిపాటి సంతోషం కోసం వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.

# ప్రజాసేవకే అంకితమైన ముద్దసాని నరసింహారెడ్డి

- సంతాప సభలో కంచర్ల రామకృష్ణారెడ్డి టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు




**వలిగొండ,జనవరి 13 (ప్రజాక్షేత్రం):**

ముద్దసాని నరసింహారెడ్డి మొగిలి పాక మాజీ సర్పంచ్ తన చిన్ననాటి నుండి ప్రజాసేవకే అంకితమైన తన జీవితాంతం కృషి చేశాడని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మొగిలిపాకలో ముద్దసాని నరసింహారెడ్డి సంతాప సభ మామిడి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం నిత్యం పాటుపడిన వ్యక్తి అని అన్నారు గ్రామంలో ఏ ఒక్క కుటుంబానికి ఏ ఒక్క వ్యక్తికి ఇబ్బంది అయినా కులం చిన్న పెద్ద తేడా లేకుండా సేవ చేసిన వ్యక్తి అని అన్నారు ప్రజల కోసం పని చేసిన నరసింహ రెడ్డికి సభకు ముందు రెండు నిమిషాలు మౌనం పాటించారు. మొగిలి పాకలో ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప వ్యక్తికి విగ్రహం పెట్టాలని సభలో తీర్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్తిరెడ్డి,పబ్బు ఎల్లయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు మర్రి మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,సిపిఎం మండల నాయకులు మొగిలిపాక గోపాల్ బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు రాచకొండ కృష్ణ నరసింహారెడ్డి, కుమారులు ముద్దసాని నరోత్తం రెడ్డి,ముద్దసాని నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### భోగి పర్వదినాన అందరితో అందరివాడు

# ముదునూరి మురళి కృష్ణ



**ప్రత్తిపాడు,జనవరి 13 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు నియోజకవర్గం,ప్రతిపాడు మండలం పరిధిలోని ధర్మవరం గ్రామంలో భోగి పండుగ వేళ అందరితో మమేకమై తనను అభిమానించే వారు ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరూ శాంతి సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని స్మరించుకుంటూ భోగిమంటను వెలిగించిన ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ నాయకులకు, శ్రేణులకు, అభిమానులకు ముందుగా భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, శ్రేణులు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డీసీఎం వ్యాన్‌ను ఢీకొట్టిన కారు

**పెద్దపల్లి :(ప్రజాక్షేత్రం**

పెద్దపల్లి జిల్లాలో పండుగపూట విషాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న డీసీఎంను కారు ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే... జిల్లాలోని గోదావరిఖని ఇందిరా గాంధీ చౌరస్తా వంక బెండు వద్ద ఆగి ఉన్న వ్యానును ఢీ కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు మృతి చెందగా మరో చిన్నారి పరిస్థితి విషమంగా ఉంది. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించి పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లాస్ ఎంజిల్స్‌లో అదుపులోకి రాని కార్చిచ్చు

- ఇప్పటి వరకు 24మంది దుర్మరణం
- న్యూ ఇయర్ వేడుకల బాణాసంచా కొంపముంచింది



**లాస్‌ఏంజిల్స్,ప్రజాక్షేత్రం:**

అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో కార్చిచ్చు వ్యాప్తి కొనసాగుతోంది. వేగంగా వీస్తున్న గాలులతో మంటలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో వేలాది ఇండ్లు కాలి బూడిదవుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లుతోంది. ప్రాణనష్టం సైతం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. కార్చిచ్చులో మరణించిన వారి సంఖ్య 24కు పెరిగింది. మరణించిన వారిలో అత్యధికంగా ఏటోన్ ర్‌లోనే 16 మంది కాగా, పాలిసేడ్స్‌లో 8 మంది ఉన్నారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇక ఈ అగ్ని ప్రమాదాల్లో సుమారుగా 16 మంది తప్పిపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. మంటల ధాటికి ఇప్పటి వరకూ 12,000 నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అంతేకాదు, పాలిసేడ్స్‌లో 23,707, ఏటోన్‌లో 14,117ఎకరాలు, కెన్నెత్‌లో 1,052, ముర్సెట్‌లో 779 ఎకరాలు దగ్ధమైనట్లు పేర్కొంది. మంటలను ఆర్పేందుకు కాలిఫోర్నియాతో పాటు అమెరికాలోని తొమ్మిది నగరాలు, మెక్సికోకు చెందిన అగ్నిమాపక బృందాలు పని చేస్తున్నాయి. కాగా, లాస్ ఏంజెల్స్‌లో నివసించే హాలీవుడ్ నటులు వారికి కేటాయించిన నీటి కంటే ఎక్కువ వినియోగించుకున్నారని, దీంతో ఇప్పుడు మంటలు ఆర్పేందుకు నీటి కొరత ఏర్పడిందని మర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా చరిత్రలోనే ఇది అత్యంత వినాశకరమైన ప్రకృతి వైపరీత్యమని కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసోమ్ అన్నారు. కార్చిచ్చు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం పాలిసేడ్స్ అగ్ని బ్రెంట్‌వుడ్ వైపు మళ్లింది. ఈ ప్రాంతంలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో పాటు పలువురు క్రీడాకారులు, నటీనటుల ఇండ్లు ఉన్నాయి. దీంతో ఉపాధ్యక్షురాలి హోదాలో చేయాల్సిన తన చివరి విదేశీ పర్యటనను కమలా హారిస్ రద్దు చేసుకున్నారు. మరోవైపు అమెరికాలోని టెక్సాస్, ఓక్లహోమా, మరికొన్ని రాష్ట్రాలను మంచు తుఫాను అతలాకుతలం చేస్తున్నది.లాస్ ఏంజెలెస్‌లోని కార్చిచ్చుల వ్యాప్తి కొనసాగుతూనే ఉంది. కొన్ని చిన్న మంటలను అదుపు చేసినా.. పాలిసేడ్స్, ఏటోన్ ప్రాంతాల్లో వ్యాపించిన మంటలను మాత్రం పూర్తిస్థాయిలో అదుపు చేయలేకపోతున్నారు. మరోవైపు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కాల్చిన బాణాసంచాతోనే ఇది మొదలైనట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటివరకు ఈ అగ్ని ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య 24కు చేరింది. అత్యధికంగా ఏటోన్ ఫైర్‌లోనే 16 మంది ప్రాణాలు కోల్పోగా.. పాలిసేడ్స్‌లో 8 మంది మరణించారు. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు చెబుతున్నారు. అగ్నికీలల వ్యాప్తిని నెమ్మదింపజేయడానికి కొన్ని రసాయనాలు కలిపిన ఫోస్ చెక్ అనే మిశ్రమాన్ని దాదాపు 9 విమానాలు, 20 హెలికాప్టర్ల సాయంతో నగరంపై వెదజల్లుతున్నారు. పింక్ రంగులో ఉన్న ఆ పదార్థం అక్కడి నిర్మాణాలు, మొక్కలపైనా అవి పడి అగ్నికీలల వ్యాప్తిని నెమ్మదింపజేస్తుంది. దీనిలోని అమ్మోనియం పాలీఫాస్ఫేట్ అంతవేగంగా ఆవిరి కాదు. దేనిమీదైనా పడితే సుదీర్ఘకాలం ఉండిపోతుంది. ఇది వృక్షాలపై పడి.. అగ్నికి ఆక్సిజన్ అందకుండా చేయడంతో అవి వేగంగా వ్యాపించలేవు. లాస్ ఏంజెలెస్‌లో అతిపెద్దదైన పాలిసేడ్స్ ఫైర్ కారణం న్యూఇయర్ వేడుకలని అనుమానిస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కాల్చిన టపాసులతో అంటుకొని అక్కడ అగ్నిప్రమాదం జరిగింది. దానిని ఆర్పినా.. మిగిలిన నిప్పునకు బలమైన గాలులు తోడు కావడంతో కార్చిచ్చు రాజుకొన్నట్లు అనుమానిస్తున్నారని వాషింగ్టన్ పోస్టు కథనంలో పేర్కొంది. ఉపగ్రహ చిత్రాలు, రేడియో కమ్యూనికేషన్లు, స్థానికులను ఇంటర్వ్యూ చేసిన అనంతరం పాలిసేడ్స్ ఫైర్ అక్కడే మొదలైందని ఆ పత్రిక చెబుతోంది. సంపన్న ప్రాంతమైన పాలిసేడ్స్ సహా ఇతర ప్రాంతాల్లో విలువైన వస్తువులను వదిలేసి చాలా ఇళ్లు ఖాళీ చేశారు. దొంగలకు అవే లక్ష్యంగా మారుతున్నాయి. ఇప్పటివరకు 29 మంది దొంగలను అరెస్టు చేసినట్లు లాస్ ఏంజెలెస్ కౌంటీ షరీఫ్ రాబర్ట్ లూనా వెల్లడించారు. వీరిలో ఒకరు ఏకంగా అగ్నిమాపక సిబ్బంది దుస్తుల్లో అక్కడ సంచరిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం ఖాళీ ఇళ్లను కాపాడేందుకు 400 మంది నేషనల్ గార్డ్స్‌ను ఇక్కడ మోహరించారు. ఇక ఇటీవల కెన్నెత్÷ర్‌ను అంటించినట్లు అనుమానిస్తున్న వ్యక్తి మెక్సికో నుంచి వచ్చిన అక్రమ వలసదారుడిగా గుర్తించారు. అతడి నుంచి బ్లోటార్చ్‌ను కూడా స్వాధీనం చేసుకొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. లాస్ ఏంజెలెస్‌లో ప్రైవేటు డ్రోన్లు అగ్నిమాపక విమానాలకు ప్రాణాంతకంగా మారాయి. తాజాగా ఓ డ్రోన్ సూపర్ స్కూపర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో విమానం దెబ్బతింది. అసలే వనరులు చాలక లాస్ ఏంజెలెస్ ఇబ్బందిపడుతున్న వేళ ఈ డ్రోన్లు తలనొప్పిగా మారాయి.

# పల్లెల్లో ప్రభుత్వ వైద్యం పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు

- రాష్ట్రస్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ఒకే వైద్యం
- విద్యా, వైద్యం, ఇరిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిన కాంగ్రెస్ ప్రభుత్వం



**వనపర్తి జనవరి 13(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం ఇరిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ప్రభుత్వ పరంగా అందించే వైద్యం మెరుగ్గా అందించేందుకు తగిన చర్యలు చేపట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పద్మభూషణ్ డాక్టర్ ప్రసాద్ రావు సారథ్యంలో జన విజ్ఞాన వేదిక సంస్థ సోమవారం వనపర్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వైద్య అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పద్మభూషణ్ అవార్డు గ్రహీత ప్రసాద్ రావు గారిని పూలమాలలు శాలువా జ్ఞాపకలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం పరిధిలో వైద్య సేవలను బలోపేతం కావలసిన మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేశామని జిల్లా కేంద్రానికి 502 బెడ్ల నూతన ఆసుపత్రి మంజూరు అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక చేపట్టే కార్యక్రమాలకు తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి, జన విజ్ఞాన వేదిక సమన్వయకర్త నరేందర్, నారాయణ, జితేందర్, మున్సిపల్ చైర్మన్ మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా నేషనల్ సాఫ్ట్ బాల్‌లో

# గోల్డ్ మెడల్ సాధించిన దుడ్డు కీర్తన



**మాక్లూర్,జనవరి 13(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా,మాక్లూర్ మండల పరిధిలోని ఓడ్యాట్ పల్లి గ్రామానికి చెందిన దుడ్డు కీర్తన తండ్రి దుడ్డు గంగాధర్ ఇండియన్ నేషనల్‌లో జమ్ము కాశ్మీర్ సాఫ్ట్ బాల్ లో గోల్డ్ మెడల్ సాధించిన దుడ్డు కీర్తనను గ్రామ పెద్ద మనుషులు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రామడోల్ల ప్రవీణ్ మాజీ ఓడ్డెట్టమ్మ మాజీ చైర్మన్ బడుగు సత్యం మాట్లాడుతూ..జాతీయ స్థాయిలు గోల్డ్ మెడల్ సాధించిన గ్రామానికి చెందిన దుడ్డు కీర్తన చదువుతో పాటు క్రీడలలో రన్నిస్తూ విజయాలు సాధిస్తూ సంతోషమని, గ్రామానికి మంచి పేరు తెచ్చిన కీర్తన గ్రామ ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు. ఇంకా అనేక విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ చింతల మోహన్, ఇందూర్ వడ్డెన్న ,గ్రామ ప్రజలు,అంబేద్కర్ అధ్యక్షుడు పంగర చిరంజీవి,రమేష్, వినయ్,సుధన్ గంగాధర్,బండి ఓడ్డెన్న,సాయిలు, ప్రవీణ్,మాజీ ఉప సర్పంచ్ ఇందూరు ఓడ్డెన్న ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నరేంద్రమోదీ ప్రభుత్వం శుభవార్త!

- నిజామాబాద్ వాసులకు నరేంద్రమోదీ సంక్రాంతి కానుక
- నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం
- జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా గంగారెడ్డి నియామకం



**హైదరబాద్,జనవరి 13(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా నిజామాబాద్ వాసులకు ప్రధాని నరేంద్రమోదీ సంక్రాంతి కానుక ఇచ్చారు. నిజామాబాద్ వాసులు ఏళ్ల తరబడి పసుపు బోర్డు కోసం కలలు కంటున్నారు. ఇప్పుడు ఇది సాకారమైంది. నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా గంగారెడ్డి నియమితులయ్యారు. మంగళవారం నాడు జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం జరగనుంది. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఏళ్లుగా వినిపిస్తోంది. 2019 లోక్ సభ ఎన్నికలకు ముందు స్థానిక ఎంపీ ధర్మపురి అర్వింద్ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచారు.

# ఇరుముడి మహోత్సవంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి జనవరి 13(ప్రజాక్షేత్రం):**

ఖిల్లా ఘణపురం మండ ల కేంద్రంలోని బెస్తగేరి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో సోమ వారం నిర్వహించిన ఆంజనేయ స్వామి మాల ధారణ చేసిన స్వాముల ఇరుముడి మహోత్సవ కార్య క్ర మానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వాములతో కలిసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఆధ్యాత్మికతను పెంపొందించే ఇలాంటి మాలధారణ కార్యక్రమాలు మనలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆధ్యాత్మిక కార్యక్రమాలలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆగారం ప్రకాష్ క్యామరాజు బెస్త నారాయణ సీనియర్ కాంగ్రెస్ లీడర్ గంజాయి రమేష్ ఆంజనేయ స్వామి మాలధారణ గురుస్వాములు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు., నారాయణ, జితేందర్, మున్సిపల్ చైర్మన్ మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లులతో మెరిసిన తిరుమాలి



**ఏలేశ్వరం,జనవరి 13 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా,ప్రతిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండల పరిధిలోని తిరుమాలి గ్రామంలో సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని స్థానిక టిడిపి నాయకులు పసల సూరిబాబు కోరుకొండ నూకరాజుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ విజేతలకు బహుమతులు అంద జేశారు. జూనియర్స్ ,సీనియర్స్ గా రెండు విభాగాలలో జరిగిన ముగ్గుల పోటీల్లో సుమారు 82 మంది మహిళలు రంగవల్లు లతో సుందరమైన ముగ్గులు వేశారు. నిర్వాహకులు విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులను ప్రకటించడంతో పెద్ద సంఖ్యలో మహిళలు ఆసక్తి చూపించారు.

ఇందులో భాగంగా శాసన సభ్యురాలు హరిదాసుని సన్మానించారు..అనంతరం సత్య ప్రభ రాజా మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణలో భాగంగా ఇలాంటి ముగ్గులు పోటీలు నిర్వహిం చడం అభినందనీయమని. ముగ్గులు వేయడం అనేది ఒక కళ అని ముగ్గు ల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని విజేతలు గానే భావించాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డిపై మూడు కేసులు నమోదు

కరీంనగర్,ప్రజాక్షేత్రం:

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పండుగపూట బిగ్ షాక్ తగిలింది. ఆయనపై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. కరీంనగర్ వన్ టౌన్ పీఎస్‌లో ఈ కేసులు నమోదు అయ్యాయి. కరీంనగర్ ఆర్డీవో, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పీఏల ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ యాక్టు 132, 115 (2), 352,292 కింద కేసులు నమోదు అయ్యాయి. మరో ఫిర్యాదు ఆధారంగా 126 (2),115(2) పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. సమావేశంలో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ కొట్టుకున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాలపై చర్చ జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సహా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మైక్ తీసుకుని మాట్లాడే ప్రయత్నం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కౌశిక్ రెడ్డి నువ్వు ఏ పార్టీ అంటూ సంజయ్‌ను ప్రశ్నించారు. దమ్ముంటే కాంగ్రెస్ టికెట్‌పై గెలవాలని సవాల్ చేశారు. దీంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. వాగ్వాదం కాస్తా ముదిరి ఇద్దరూ ఒకరిపై మరొకరు చేయి చేసుకున్నారు. మంత్రుల ఎదుటే కొట్టుకున్నారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు కౌశిక్ రెడ్డిని కలెక్టరేట్ నుంచి బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. వివాదం నేపథ్యంలో అక్కడంతా గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కాగా, బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాట్లాడడం ఏంటని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు కౌశిక్ రెడ్డి ఎక్కడుంటే అక్కడ వివాదాలు ఉంటాయని కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అమ్ముడుపోయారని పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. సంజయ్‌ను నువ్వు ఏ పార్టీ అని అడిగితే కాంగ్రెస్ పార్టీ అని చెబుతున్నారన్నా రు. అలా అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌పై గెలిచి చూపించాలని కౌశిక్ రెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ పెట్టిన భిక్ష వల్ల నువ్వు ఎమ్మెల్యేగా గెలిచావని.. అలాంటిది ఆయనపైనే విమర్శలు చేస్తున్నావు, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావన్నారు. తాము కచ్చితంగా నిలదీస్తామని.. అడుగడుగునా అడ్డుకుంటామని తెలిపారు. కాగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు



ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని మంత్రి ఉత్తమ్ తీవ్రంగా ఖండించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను అడ్డుకుని దాడి చేయడంపై కరెక్ట్ కాదంటూ మండిపడ్డారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పేదవానికి మేలు జరిగే కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తన ఏ మాత్రం బాగోలేదని మండిపడ్డారు. పోలీసులు అదుపు చేసిన ఆగకపోవడం దారుణమని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# బంగ్లా సరిహద్దుల్లో కొనసాగుతున్న ఉద్రిక్తత

- భారత హైకమిషనర్‌తో బంగ్లావిదేశాంగ కార్యదర్శి భేటీ

న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:

సరిహద్దు ఉద్రిక్తతల మధ్య, బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను కలిశారు. ఈ సమయంలో సరిహద్దులో ఉద్రిక్తత గురించి ఇద్దరూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య సమావేశం దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగింది. నిజానికి, షేక్ హసీనా ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ నుండి తొలగించిన తర్వాత, రెండు దేశాల మధ్య ఉద్రిక్తత కనిపించింది. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలు హింసకు గురవుతున్నారు. వారిని క్రూరంగా హింసిస్తున్నారు. భారతదేశం దాని గురించి కఠినంగా ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ సరిహద్దు నుండి కూడా చొరబాట్లు ప్రారంభమయ్యాయి. ఇటీవల బీఎస్ఎఫ్ చాలా మంది స్మగ్లర్లను పట్టుకుంది. సరిహద్దు వద్ద భద్రతా ఉల్లంఘనలను నివారించడానికి, బీఎస్ఎఫ్ సరిహద్దులో ముళ్ల తీగలను ఉపయోగిస్తోంది. బిఎస్ఎఫ్ చాలా కాలంగా ఈ పని చేస్తోంది. దీనిపై బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. భారతదేశం ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని మరియు భారతదేశం-బంగ్లాదేశ్ సరిహద్దులో ఐదు చోట్ల ముళ్ల తీగలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తోందని బంగ్లాదేశ్ తెలిపింది. సరిహద్దులో భారతదేశం కంచె వేయడం అనధికారికం. ఇలాంటి కార్యకలాపాలు ద్వైపాక్షిక సంబంధాలకు హాని కలిగిస్తాయని బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిం ఉద్దీన్ అన్నారు. ఈ సమావేశానికి ముందు బంగ్లాదేశ్ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను పిలిపించినట్లు వార్తలు వచ్చాయి. కానీ తరువాత సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తత గురించి చర్చించడానికి అతన్ని పిలిచారని వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శిని కలిసిన తర్వాత, భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. నేను విదేశాంగ కార్యదర్శిని కలిశాను. సరిహద్దు నేరాలను రహితంగా చేయడం, నేరస్థుల కదలికలను ఆపడం, మానవ అక్రమ రవాణా సవాళ్లను ఎదుర్కోవడం వంటి అంశాలపై చర్చించాను.సరిహద్దులో ముళ్ల తీగల ఏర్పాటుకు సంబంధించి మా మధ్య పరస్పర ఒప్పందం ఉందని ఆయన అన్నారు. ఈ విషయంలో బీఎస్ఎఫ్, బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. పరస్పర ఒప్పందం అమలు అవుతుందని ఆశిస్తున్నట్లు



తెలిపారు. ఇంతలో బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ మాట్లాడుతూ.. భారత అధికారులు ఎటువంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. రెచ్చగొట్టే చర్యలకు దూరంగా ఉండండి. ఎందుకంటే ఇది ఉమ్మడి సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలను పెంచుతుంది. సరిహద్దులో శాంతి, సామరస్యాన్ని కాపాడుకునే విధంగా సరిహద్దు సమస్యను పరిష్కరించాలి. అంతకుముందు, బంగ్లాదేశ్ హోం వ్యవహారాల సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) జహంగీర్ ఆలం చౌదరి మాట్లాడుతూ.. సరిహద్దు గార్డు బంగ్లాదేశ్, స్థానిక ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత కారణంగా భారతదేశం సరిహద్దులో ముళ్ల తీగలను ఏర్పాటు చేసే పనిని నిలిపివేసిందని అన్నారు. బంగ్లాదేశ్‌తో ఉన్న 4156 కిలోమీటర్ల సరిహద్దులో భారతదేశం ఇప్పటికే 3271 కిలోమీటర్ల మేర కంచె వేసిందని, దాదాపు 885 కిలోమీటర్ల సరిహద్దుకు కంచె వేయలేదని ఆయన అన్నారు. ఇటీవల ఐదు రంగాలలో వివాదాలు తలెత్తాయి.

## తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్,ప్రజాక్షేత్రం:




రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాం తి రైతులు, వ్యవసాయానికి ప్రత్యే కమైన పండుగ అని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయానికి పండుగ శోభ సంతరించు కుంద న్నారు. దేశంలో మరె క్కడా లేని విధంగా రైతు సంక్షేమా నికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ ఎస్ పార్టీదే అన్నారు. 'పండిన పంటల రాశులతో ఇండ్లు కళకళలా డుతుంగా, రైతుల జీవితాల్లో సంక్రాంతి శోభ నిండు దనాన్ని సంతరించు కుంటుంది.

నూతన తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండుగ కావాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభించింది. రైతు సంక్షేమమే తొలి ప్రాధాన్య తాంశంగా నాడు అమలు చేసిన కార్యాచరణ పదేండ్ల అనతి కాలం లోనే సత్ఫలి తాలు ఇచ్చింది. 24 గంటల ఉచి త విద్యుత్, రైతుబంధు, రైతు బీమా పథకాలు పటిష్ఠంగా అమ లు చేశాం. తద్వారా సాధించిన వ్యవసాయ ప్రగతి ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రశంసలు అందు కుంది. దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపామని తెలిపారు. కుల వృత్తులకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన ప్రోత్సా హం, ఆర్థిక సహ కారం సబ్బండ కులాల జీవితాల్లో సంక్రాంతి శోభ ను నింపింది. పదేండ్ల బీఆర్ఎస్ సర్కార్ వ్యవసా యరంగ అభివృద్ధి కోసం దాదాపు నాలుగున్నర లక్షల కోట్ల రూపా యలు ఖర్చు చేసింది. రైతుల జీవితాల్లో వెలుగు నింపా లనే దృఢసంకల్పంతో ముందు కెళ్లాం. ఉమ్మడి రాష్ట్రంలో దండగన్న తెలంగాణ వ్యవసాయం బీఆర్ఎస్ హయాంలో పండుగలా మారింది. రాజకీయాలకు అతీతంగా రైతన్న సంక్షేమమే ధ్యేయంగా పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని నేటి ప్రభుత్వం కొనసాగించాలి.' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథం అంతిమయాత్రలో పాల్గొన్న పలువురు ప్రముఖులు



హైదరబాద్,జనవరి 13(ప్రజాక్షేత్రం):

నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం అనారోగ్య సమస్యతో ఆదివారం మృతి చెందారు. ఈ సందర్భంగా సోమ వారంహైదరాబాద్ చంపాపేట్ లోని మాజీ ఎంపి డాక్టర్ మంద జగన్నాథం గారి అంతిమ యాత్రను నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యేఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభకర్ గారు, తెలంగాణ రాష్ట్ర టూరిజం పర్యావరణ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,నాగర్ కర్నూలు మాజీ ఎంపి పోతుగంటి రాము లు,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే బాలురాజ్,శాట్ మాజీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్,ఉమ్మడి మహబూబ్ నగర్ మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,వడ్డేపల్లి మాజీ జెడ్పీటీసీ కాశపోగు రాజు,మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మహేష్,కోయిల్ దిన్నే శేఖర్,తనగల మహేంద్ర,బుడిదపాడు అనోక్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవులలో పిల్లలను జాగ్రతగా చూసుకోండి

- మీ పిల్లలే మీ ఆస్తి
- శిరివెళ్ల సీఐ యస్. వంశీధర్

సిరివెళ్ల,జనవరి 13 (ప్రజాక్షేత్రం):




భోగి ,సంక్రాంతి ,కనుమ పండుగ సెలవులలో తల్లిదండ్రులు వారి పిల్లలను జాగ్రతగా చూసుకోవాలని శిరివెళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ యస్. వంశీధర్ సూచించారు. పిల్లలు గాలిపటం ఎగరవేసేటప్పుడు దాబాల పైన గాని మరి ఎత్తు ప్రదేశంలో పిల్లలు ఎక్కుతున్నారు దానివల్ల విద్యుత్ తీగల కు తగిలి మరియు ఎత్తు ప్రదేశం నుంచి జారిపడి అనేకమంది పిల్లల ప్రాణాలు బలి కావడం జరుగుతుంది.ఇటీవలే ఇలాంటి ఒక ఘటన హైద్రాబాద్ లో చోటు చేసుకుంది. పిల్లలు ఈతలకు వెళ్ళనివ్వడం,ద్విచక్ర వాహనాల చేతికివ్వడం వంటివి చేస్తే ఏదైనా జరిగితే ఏం చేసినా వ్యర్థమే. కాబట్టి తల్లిదండ్రులంతా తమ తమ పిల్లలు చాలా విలువైన ఆస్తిగా భావించి వారిపట్ల నిర్లక్ష్యం చేయకుండాపిల్లల్ని జాగ్రత్తగా చూస్కోవాలన్నారు.

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్

హైదరాబాద్,జనవరి 13(ప్రజాక్షేత్రం):



హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మరో 3 కేసులు నమోదు అయ్యాయి. పలు సెక్షన్స్ కింద కేసులు నమోదు చేశారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై దురుసుగా ప్రవర్తించారని.. అయన పీఏ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.జిల్లా కలెక్టరేట్‌లో అధికారిక సమావేశంలో గందరగోళం సృష్టించారని %=ఐూ% మహేశ్వర్ ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదు చేశారు.దాడికి యత్నించారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లేశం ఇచ్చిన ఫిర్యాదుపై ఇంకో కేసు నమోదు చేశారు.

## అందరూ చూస్తుండగా అమాంతం గాల్లోకి ఎగిరిపోయిన మెట్రో రైలు



హైదరాబాద్ జనవరి 13(ప్రజాక్షేత్రం):

మకర సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్‌లో మెట్రో రైలు గాల్లో తేలింది. అందరూ చూస్తుండగా అమాంతం ఎగిరిపోయింది. గాలిపటం రూపంలో ఆకాశంలో చక్కెర్లు కొట్టింది. ఈ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హైదరాబాద్ నగరంలో కైట్ ఫెస్టివల్ ఘనంగా సాగింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌడ్స్‌లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ని ర్వహించారు. ఈ ఫెస్టిల్‌లో నగర వాసులు భారీగా పాల్గొన్నారు. చిత్ర విచిత్ర రూపాల్లో గాలి పటాలను ఎగరవేశారు.

### ఆకట్టుకున్న మెట్రో రైలు పతంగి

మెట్రో రైలు పతంగి మాత్రం అందరినీ ఆకర్షించింది. అనుకోనుండా చూసిన చూపరులకు నిజమైన మెట్రో గాల్లో ఉంది ఏంటని ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత వావ్.. వాటే కైట్ అంటూ కితాబులిచ్చారు. మరోవైపు వివిధ రూపాల్లోని పతంగులు సైతం చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ ఫెస్టివల్‌లో పిల్లలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా గాలిపటాలను ఎగరవేశారు. చిన్నారులు సైతం పతంగులకు ఎగరవేయడం చాలా ముచ్చటగా అనిపించింది. స్పైడర్ మేన్, స్నేక్స్, హల్క్, ఈగల్స్ రూపంలో ఉన్న పతంగులు సైతం కనువిందు చేశాయి. ఈ ఫెస్టివల్ మంగళ, బుధవారాల్లోనూ జరగనుంది. నగర వాసులు ఈ రోజుల కూడా సందడి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## రోడ్డు భద్రత గురించి తెలుసుకోండి

- వాహనదారులకు మంత్రి సీతక్క హెచ్చరిక

ఆసిఫాబాద్,ప్రజాక్షేత్రం:



కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత మాసాత్సోవాల్లో స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాహనదారలు రోడ్డు భద్రత గురించి తెలుసుకోవాలి అన్నారు. బీర్లకు, బార్లలో ఖర్చు చేస్తున్నారు.. కానీ ప్రాణానికి రక్షణనిచ్చే హెల్మెట్ కోసం మాత్రం ఖర్చు చేయడం లేదని వాపోయారు. జిల్లాలో గత ఏడాదిలో 213 మంది చనిపోయారు.. మనతో పాటు మనల్ని నమ్ముకున్న వాళ్లు ఉంటారు.. అందుకే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు పాటించాలని మంత్రి సీతక్క తెలిపారు. ఇక, వాహనాలు ఎక్కి డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించరాదు.. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయరాదు అని సీతక్క సూచించారు. అలాగే, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వెల్లడించింది. శిరస్త్రం లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తీసు కుంటా మని హెచ్చరించారు. అలాగే, మితిమీరి వేగంతో వెళ్లరాదు అని పేర్కొన్నారు. దీంతో పాటు వాహనదారులు రోడ్డు మీదకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు తగ్గిపోతాయని మంత్రి సీతక్క చెప్పారు.